### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 29

# ఈ దినమునకు దేవుడు ఏమి వాగ్ధానము చేశాడు

## (What God Has Promised For This Day)

నీవు దేని కొరకు ఎదరుచూస్తున్నావో దానిపై అది ఆధారపడియున్నది. ఈ దినము యొక్క వాగ్ధానము నెరవేర్పు కొరకు నీవు ఎదురు చూస్తున్నట్లైతే, నీవు దానిని

చూస్తావు కాని నీవు ఏదో తెలివైన దాని కొరకు చూస్తున్నట్లైతే, ఎల్లప్పుడు వారు దాని కొరకే ఎదురు చూశారు – ఏదో ఒక గొప్ప స్థాపకుని వైపు ఏదో ఒక చరిత్రకారుని

వైపు, ఎవరో ఒక వ్యక్తి కొరకు, దేని కొరకోవారు చూశారు, నీవు దానిని చూడటంలో తప్పిపోతావు. కాని వాక్యము గుండా నీవు ఆయనను చూచినపుడు, ఆయన ఏమైయున్నాడో వాక్యమే ప్రకటించును! (1)

ఈ దినముయొక్క కొన్ని వాగ్ధానములు :

1) వధువు యొక్క వివాహము (ప్రకటన 19:6–10) ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొని యున్నది.

ఇప్పుడు, గుర్తుంచుకోండి, అది అక్కడ అబ్రహాముతో యేసు మాట్లాడుట కాదు, తన వెనుకయున్న శారా మనస్సులోని తలంపులను వివేచించినాడు. అది యేసు కాదు ఆయన ఇంకా జన్మించియుండలేదు, కాని మానశరీరములో యున్న ఒక మనిషి, అబ్రహాము ఆయనను "ఎలోహిం, గొప్ప సర్వశక్తి గలవాడు" అని పిలిచాడు (ఆది 18:1–18). దానిని చూపించుచూ యేసు అన్నాడు, "సొదొమ దినములలో జరిగినట్లు", ఇప్పుడు జాగ్రత్తగా గమనించండి, "సొదొమ దినములలో యుండినట్లుగా, మనుష్య కుమారుని రాకడలోనూ యుందును, మనుష్య కుమారుడు బయలు పర్చబడినపుడు". (లూకా 17:26–30), ఇక ఎంత మాత్రము ఒక సంఘముగా కాదు, ఎంత మాత్రము కాదు వధువు పిలువబడి యున్నది. "ఆ దినమున మనుష్య కుమారుడు బయలు పర్చబడును". ఏమిటి? సంఘమును శిరస్సుతో చేర్చుట, ఐక్యము చేయుట, వధువు యొక్క వివాహము.

మనుష్య కుమారుడు రెండిని ఒక్కటిగా ఐక్యపర్చుటకు దిగివచ్చినపుడు, పెండ్లికుమారుని యొక్క పిలుపు తిన్నగా దీని ద్వారా వస్తుంది. సంఘము వాక్యముగా యుండవలసియున్నది. ఆయన వాక్యమై యున్నాడు, మరియు రెండింటిని ఒక్కటిగా ఐక్యపర్చినపుడు, మరియు దానిని చేయుటకు మనుష్య కుమారుని బయలుపాటు యొక్క ప్రత్యక్షతను అది తీసుకొంటుంది. ఒక సేవకుడు కాదు. నాకు తెలియదు... నాభావమును మీరు చూశారా?

చూశారా, అది మనుష్య కుమారుడై యున్నాడు, యేసుక్రీస్తు, మన మధ్యకు మానవ శరీరములో దిగి వచ్చును, మరియు వాక్యమును ఎంత నిజముగా చేయునంటే, చివరకు అది ఆయనను మరియు సంఘమును ఒక్కటిగా చేయును, చివరకు అది ఆయనను మరియు సంఘమును ఒక్కటిగా చేయును, (వధువును) మరియు అప్పుడు ఆమె తన గృహమునకు పెండ్లి విందుకు వెళుతుంది. ఆమెన్. ఆమె ఇది వరకే ఐక్యపర్చబడియున్నది వివాహమునకు కాదు, మనము పెండ్లి విందుకు వెళతాము. కాని ఎత్తబడుట, పెండ్లి విందుకు వెళ్ళుచున్నది. వాక్యము ఇక్కడ వ్యక్తితో ఐక్యమైనపుడు, మరియు వారిద్దరూ ఒక్కటైనపుడు, తరువాత అప్పుడు అది ఏమి చేస్తుంది? అది మరలా మనుష్య కుమారుని ప్రత్యక్ష పర్చుతుంది, సంఘము యొక్క వేదాంత పండితులు కాదు, మనుష్య కుమారుడు. వాక్యము మరియు సంఘము ఒక్కటవుతుంది. మనుష్య కుమారుడు ఏమి చేస్తే సంఘము కూడా దానినే చేయును, ఆయన వాక్యమై యున్నాడు. (2)

2) మనుష్య కుమారుడు తిరిగి సంఘములోనికి, మనుషులలో బయలు పర్చబడటం, దేవుని కుమారుడు కాదు, కళాని మరలా మనుష్య కుమారుడు, చివరి దినములలో తిరిగి సంఘములోనికి వచ్చుట. అది దేవుని వాగ్దానములలో ఆయన వాగ్దానము చేసియున్నాడని మనము కనుగొంటాము. ఇక్కడ మనము కనుగొన్నట్లుగా, దేవుడు ఎల్లప్పుడు ఆయన మీద చర్మమును కలిగియున్నాడు. మోషే ఆయనను చూచినపుడు, ఆయన చర్మమును కలిగియుండెను. ఆయన ఒక మనిషి వలె కనబడెను. (నిర్గ 33:12-23). దేవుడు తెరల క్రింద యున్నపుడు, ఆయన మీద చర్మము యున్నది. మరియు దేవుడు ఈ రాత్రి, ఆయన మీద చర్మమును కలిగియుండి తన సంఘములో ముసుకు వేయబడియున్నాడు. ఈ రాత్రి ఆయన ఇంకనూ అదే దేవుడై యున్నాడు. మనము దానిని కనుగొంటాము.

కాని ఇప్పుడు, ఎల్లప్పుడు, చర్మపు ముసుగే ఆచారములను పట్టుకొంటుంది. ప్రజలు ఆ రీతిగా ప్రవర్తించునట్లు దేవుడు చేయుచున్నాడని అసలు వారు నమ్మలేరు. చూశారా? దానికి కారణము దేవుడు తన సంఘములో ముసుగు వేయబడియుండెను, చర్మములో, దానిమీద చర్మమును కలిగియుండుట, అది నిజము. ఆయన అవిశ్వాసికి దాచబడి, విశ్వాసికి తన్నుతాను బయలు పరచుకొనెను. అవునండి.

ఇప్పుడు వాక్యముపట్ల పెద్దల యొక్క ఆచార సంభంధమైన ముసుకు బ్రద్దలైనపుడు (ఓ, బహుశ అది ఈ దినమే), అప్పుడు తేటయైన దృష్టి వచ్చును, మనము ఆయనను చూస్తాము. దైవత్వము మరలా మానవ శరీరములో ముసుగు వేయబడినది. హెబ్రీ 1వ అధ్యా, మరియు ఆదికాండము 18వ అధ్యా? ఆ రీతిగా చెప్పినది. దేవుడు ఒక మనిషైయున్నాడు, మీకు గుర్తున్నదా, అక్కడ నిలబడి తినుచూ అబ్రహాముతో మాట్లాడుచున్నారు. మరియు గుడారము వెనుకు శారా ఏమి చేయుచున్నదో ఆయన చెప్పెను. మరియు యేసు అన్నాడు, సొదొమ దినములలో జరిగినట్టుగా,

మనుష్యకుమారుని యొక్క రాకడలోనూ జరుగును, "మరలా దైవత్వము మరలా మానవశరీరములో ముసుగు వేయబడెను. ఇప్పుడు గుర్తుంచుకోండి." "దేవుని కుమారుడు బయలు పర్చబడతాడని", యేసు చెప్పలేదు. లూకా 17వ అ?లో నేను నమ్ముతాను, 30వ వచనములో ఆయన అన్నాడు, "మనుష్య కుమారుడు బయలుపర్చబడినపుడు", మనుష్య కుమారుడు మరలా సంఘములోనికి తిరిగి వచ్చుట, చివరి దినములలో తన సంఘములోనికి ఆయన తిరిగి వచ్చుట, దేవుని వాగ్దానములలో ఆయన దానిని వాగ్దానము చేసియున్నాడని మనము కనుగొంటాము.

మరొక విషయాన్ని మనము గమనిస్తాము. పాత నిభందనలో(నిర్గమ కాండములో ఒక లేఖనము నాకున్నది) ఆ పాత సముద్రవత్సల తోళ్ళు, అవి ఏమి చేసినవి? ఆ సముద్ర వత్సలతోళ్ళు, దేవుని మహిమను ప్రజల నుండి దాచినవి. ప్రజలు దానిని చూడలేకపోవుటకు కారణమేమనగా, దానిని ఆపివేసినది చర్మమైయున్నది. దేవుని మహిమ చర్మము క్రింద యున్నది. మరియు ఇప్పుడు, దేవుని మహిమ నీ చర్మము క్రింద దాగియున్నది (అది నిజము), మరియు ఆచారములు దానిని చూడలేవు. ఆ తెరలోపల ఆయనవాక్యము యున్నది. (3)

మనుష్య కుమారుడు క్రీస్తుయైయున్నాడు. ఆయన వాక్యము మీదనే నీవు భుజించుచున్నావు. నీవు ఒక మనిషి, మాటల మీద భుజించుట లేదు. ఒక మనిషి, మాటలు తప్పిపోవును. కాని నీవు తప్పిపోని మనుష్య కుమారుని శరీరమను వాక్యముపై భుజించు చున్నావు. (లూకా 17:28-36), యోవేలు 2:28) (4)

3) మరియు ఇప్పుడు, సొదొమను కాల్చివేయుటకు ముందు చేచినట్లుగా (ఒక మాధిరిగా), మరలా దేవునిని శరీరధారిగా చేయుచు పూర్తి పరిశుద్ధాత్మ ఇప్పుడు సంఘమును దర్శించుచున్నది. (5)

ఇంచుమించు 2000 సం?ల నుండి పరిశుద్ధాత్మ, ఈ సంఘశాఖా కాలువల చేత భంధింపబడి యున్నది, కాని సాయంకాలపు సమయములలో విప్పబడవలసియున్నది. సాయంకాలపు వర్తమానము ద్వారా, పరిశుద్ధాత్మ తిరిగి సంఘములోనికి వచ్చుట క్రీస్తే స్వయముగా, సాయంకాలపు సమయములో, మానవశరీరములో బయలు పర్చబడుట. ఆయన దానిని చెప్పియున్నాడు, వాగ్దానము చేసియున్నాడు. (6)

4. ఇది ఆ మూడవ ఈడ్పులోనికి వచ్చుట :

కాని, "అది ఒక బహిరంగ ప్రదర్శన కాదు". (7) మిగిలిన రెండు ఈడ్పుల వలె (అవి స్వస్థత, మరియు ప్రవచించుట) అక్కడ ఏ అనుకరణయు యుండదు. మన మధ్యలో మనకొరకు మనము గొప్ప కార్యము చేస్తామని, ప్రభువా, ఆ మూడవ ఈడ్పుకొరకు మేము ఎదురుచూస్తున్నాము. (8) అది ఖచ్చితముగా పూర్తిగా నశించి పోయినవారికి, కాని అది వధువు కొరకు మరియు సంఘము కొరకు, (9)

కాని మీరు గమనించారా, దానికి రాజాధికారము ఇవ్వబడినది. "ప్రభువా, నన్ను దీనిని చెయ్యనియ్యి, ఈ విధముగా ఈ విషయములు మాట్లాడు, అక్కడ ఈ కార్యములు చెయ్యి," అని నేను ఎన్నడూ ఆయనను అడుగలేదు. నేను అది ఎన్నడూ ఆయనను అడుగలేదు. ఆయన తన సొంత దైవ చిత్తము ద్వారా నాయొద్దకు వచ్చి చెప్పాడు, "నీవు వెళ్ళి దానిని చేయుము". దాని గూర్చి ఒక్క విషయము కూడా నేను ఆయనను అడిగియుండలేదు. (10)

5. ఇప్పుడు మనము పరిపూర్ణతకు వచ్చుచున్నాము : ఏలయనగా ప్రజలు ఎత్తబడుట కొరకు పరిపూర్ణత యొద్దకు రావలసియున్నది. ఇప్పుడే దానిని నిలిపి యుంచినది అదియే, ఆ సంఘము అపరిపూర్ణమైన ఎత్తబడు విశ్వాసములోనికి వచ్చుట కొరకు అది ఎదురు చూచుచున్నది. అది ఒక పరిపూర్ణమైన స్థలము (2 కొరింధీ 5:1-8, యోహాను 14:1-3) 68 పరిపూర్ణత కొరకు పిలుచుచున్నది, మరియు అక్కడికి వెళ్ళుటకు నీవు పరిపూర్ణత చెందవలసియున్నది. బైబిలు ఆ రీతిగా చెప్పినది, యేసు అన్నాడు, "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:48 హెబ్రీ 10:14).

ఒక విశ్వాసము కాదు, కాని ఒక పరిపూర్ణ విశ్వాసము, పైకి నిర్మించబడిన విశ్వాసము, పరిపూర్ణమైన హృదయముతో, పరిపూర్ణమైన ఒక దేవునిని గమనించండి, ఆయన పరిపూర్ణ వాక్యము ద్వారా, ఒక పరిపూర్ణమైన వాగ్దానమును ఉంచి యున్నాడు. (11)

ఈ సంఘము పరిపూర్ణత చెందు వరకు, మనకు ముందు జీవించిన వారు పరిపూర్ణులు. కాలేరు. ఈ చివరి దినముల లోని వధువు గుంపును లోనికి తెచ్చి వారందరిని కలిపి పైకి కొనిపోవలెను. (హెబ్రీ 11:39-40). దేవుని సహాయము ద్వారా, దైవిక బుజువుతో, వాక్యము యొక్క పరిపూర్ణతర్జుమాను మనము తప్పక కలిగియున్నాము. (1 కొరింధీ 13:9-10), (12)

6. ఈ చివరి దినములలోని ప్రజలపై ఒక కడవరి వర్షము క్రుమ్మరించ బడియున్నది. (యోవేలు 2:28-32). అక్కడ "కెనోస్" అనే గ్రీకు మాట యొక్క అర్థము ఏమనగా, "ఆయన తన్ను తాను ఖాళీ చేసుకొనెను", అది మనము చెప్పు రీతిలో కాదు, ఎవరి లోపలో యున్న దానిని ఖాళీ చేయుటకాదు, కాని ఆయన తన్ను తాను క్రుమ్మరించుకొనెను. ఆయన తన "ముసుకును" మార్చుకొనెను. ఆయన ఇదివరకు యున్న దాని నుండి, ప్రస్తుతము యున్న దానికి మార్పుచెందెను. కాని ఆయన తన స్వభావమును ఎన్నడూ మార్చుకొనలేదు. (13)

అనగా, ఆయన తన్ను తాను మార్చుకొనెను మరొక ముసుకులోనికి "ఆయన తన్ను తాను క్రుమ్మరించుకొనెను", అనగా మరొక రూపములోనికి, ఆయన నుండి పరిశుద్ధాత్మ బయలు వెళ్ళెనని పిలువబడినట్లుగా మరొక వ్యక్తి కాదు. కాని అది ఆయనే స్వయముగా. మీకు అర్థమైనదా? ఆయన తానే స్వయముగా ప్రజలలోనికి క్రుమ్మరించబడెను అది నీలోని క్రీస్తు (కొలస్సీ 1:26-27). ఆలోచించుటకు అది ఎంత

చక్కగా ఎంత అద్భుతముగా యున్నది. దేవుడు తన్నుతాను మనిషిలోనికి విశ్వాసిలోనికి క్రుమ్మరించుకొనుట అట్లు చేయుట అది ఆయన డ్రామాలోని ఒక భాగమైయున్నది, దేవా, సర్వపరిపూర్ణత, యేసుక్రీస్తు అను వ్యక్తిలో దైవత్వము యొక్క సర్వ పరిపూర్ణత నివశించెను (కొలసీ 2:9), ఆయన దేవుడైయున్నాడు. మరియు దేవుడే, మూడవ వ్యక్తి కాదు, లేక రెండవ వ్యక్తి కాదు, లేక మొదటి వ్యక్తి కాదు కాని ఒకే వ్యక్తి, మానవ శరీరములో దేవుడు ముసుగు వేసుకొనెను. (యోహాను 5:20), (14)

ఓ, ఎంతో తగ్గింపుతో, దీనత్వముతో, ఆ చిన్న గాడిద మీద వచ్చుచున్న ఈ చివరి దినములలోని ఆ చిన్న గుంపుపై ఒక నిజమైన తొలకరి మరియు కడవరి వర్షమున్నది. సందేహము లేదు ఆ గుంపు, "ప్రభువు నామమున వచ్చుచున్న రాజుకు హోసన్నా" అని కేకలు వేశారు! ఈ దినమున సంగతి ఏమిటి? పర్వతము మీదనున్న ఆ ఆకర్షణ ఏమిటి? (15)

7) అస్తమయకాలమున "వెలుతురు కలుగును"..

ఆయన చెప్పాడు (జెకర్యా 14:7) "క్రుమ్మరించుకొనుట", పెంతికొస్తు దినమున తన్నుతాను క్రుమ్మరించుకొనిన కుమారుడు, అస్తమయ కాలములో అదే కార్యమును చేయుదునని వాగ్దానము చేసియున్నాడు. అది వాగ్దానము ప్రకారము. (కీర్తనలు 119:105 యోహాను 8:12).

8.) ఇది వధువు మరియు దేవుడు ఐక్యమయ్యే కాలము :

క్రీస్తు, నిజమైన ప్రధానత్వము వధువులోనికి వచ్చుచున్నది. ఆదిలో ఆయన చేసిన కార్యములనే మరలా చేయటం (యోహాను 14:12), శిరస్సు మరియు శరీరము పనులలో, సూచక క్రియలో మరియు జీవములో ఒక్కటిగా మారటం, ఈ చివరి దినములలో వాగ్దానము చేయబడిన వాక్యము ద్వారా దేవుడు స్వయముగా ఋజువు చేయబడటం. చివరి దినములలో ఆయన దానిని వాగ్దానము చేరియున్నాడు. నీవు ఆత్మ సంభంధివైతే, నీవు దానిని పట్టుకొంటావు. శిరస్సు మరియు శరీరము ఒకే భాగముగా మారినవి. అది దేవుడు తన ప్రజలలో ప్రత్యక్షము కావటము. ఆ కారణము చేతనే భార్యాభర్తలు ఎంత మాత్రము ఇద్దరు కాదు కాని వారు ఒక్కటే, దేవుడు మరియు ఆయన సంఘము ఒక్కటే, నీలోని క్రీస్తు, దేవుని యొక్క గొప్ప ప్రత్యక్షత, ఆయన పేరును సహితము భరించుచున్నది. (16)

మీరు చూడండి, సంఘములు ఐక్యమగుచున్నవి, మరియు ఇది దేవునికి మరియు ఆయన సంఘమునకు కూడా ఒక ఐక్యమగుకాలము. (17)

9. ఈ సంఘము యొక్క డైన మిక్స్ (శక్తి శీలమైన) పరిశుద్ధాత్మతో సంఘమును తిరిగి నింపుటగా యుందును. తలరాయి శరీరముతో ఐక్యమగుటకు దిగివచ్చుచుండగా,

మనము ఒక చిన్న మోతాదులో పనిచేచియున్నాము. కాని శిరస్సు మరియు శరీరము ఒక్కటిగా బవ్యమైనపుడు, పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణ, శక్తి ఆమెను ఖచ్చితముగా ఆయనవలె లేవును.... డైనమిక్స్ అనగా పరిశుద్ధాత్మ. పరలోకమునుండి ఒక శబ్దము వచ్చి, వధువు లోనికి ఎలాటి పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ఇస్తుందటే, ఆమెను భూమి మీద నుండి ఎత్తబడు కృపతో మహిమలోనికి తీసుకొని వెళుతుంది, ఎత్తబడుటలోనికి తీసుకొని వెళుతుంది. దేవుడు దానిని వాగ్దానము చేచియున్నాడు (1థెస్స. 4:13–17 1 పేతురు 1:3–5), (18)

10. మరలా వాక్యము ప్రజల మీద అల్లాడించబడుతుంది. మానవుని యొక్క చచ్చిన ఆచారములు చచ్చిపోయి, తిన్నగా మన మధ్యలో జీవమిస్తూ దేవుని కుమారుడు పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మముతో మన మధ్య సజీవము కావటము (లేవి 23:9–11), (19)

11. ఏదు ఉరుముల యొక్క మర్మములు బయలుపర్చబడినవి: ఏడు ముద్రలు విప్ప ఐదుట ద్వారా (ప్రకటన 10:1–7), ఎత్తబడు విశ్వాసములోనికి వధువును సమకూర్చుటకు, మరియు సంఘము కదిలి బయటకు వెళ్ళిపోవుటకు ఎత్తబడు కృపకొరకు విశ్వాసము నిచ్చుటకు ఏడు ఉరుముల యొక్క మర్మము బయలు పర్చబడినది. (20)

ఇప్పుడు మలాకీ 4 మరియు ప్రకటన 10:7లోని వర్తమానికుడు రెండు కార్యములను చేయబోవుచున్నాడు. ఒకటి: మలాకీ 4 ప్రకారము అతడు పిల్లల హృదయములను తండ్రుల తట్టుకు త్రిప్పును. రెండు: ప్రకటన 10లోని ఏడు ఉరుముల యొక్క మర్మమును అతడు బయలు పర్చును, అవి ఏడు ముద్రలలో యున్న ప్రత్యక్షతలు. ఈ దైవికముగా బయలుపర్చబడిన "మర్మమైన–సత్యములు", నిజముగా పిల్లలు హృదయములను పెంతికొస్తు తండ్రులవైపు త్రిప్పును. ఖచ్చితముగా అది అంతే, (21)

12. జ్ఞానపు ఆత్మ : మరియు ఆయనను గూర్చిన ప్రత్యక్షతను గూర్చిన వివేకము సంఘములోనికి వచ్చును, పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షత ద్వారా, మనము ఏదినమున జీవించుచున్నామో, ఈ గొప్పలోతైన, మర్మమైన రహశ్యములను మనకు తెలియజేయును. (ఎఫెసీ 1:15–21 ప్రకటన 10:7). (22)

13. రూపాంతర పరచు కాలము ఇప్పుడే యైయున్నది నీవుయున్న ఈ మతము అనే వికృతములో నుండి, నీ మనస్సు మారి రూపాంతరము చెందుటకు దేవుడు. తన రూపాంతర పరచుశక్తిని (అనగా వాక్యమును) పంపియున్నాడు. (రోమా 12:1–2)

వాక్యమును బ్రతికింపచేయునది ఒక్కటి మాత్రమే యున్నది, మరియు అది ఆత్మయైయున్నది, ఏలయనగా అది వాక్యమునకు జీవమిచ్చునదైయున్నది. మరియు వాక్యములోని జీవము, ఆత్మయొక్క జీవమును కలుసుకొన్నప్పుడు, అది విత్తనము ఏమైయున్నదో దానిని ఉత్పత్తి చేయును. (23)

"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణముకైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసి కొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటవలన రూపాంతరము పొందుడి", (రోమా 12:2). అదే మన మందరము చేయకోరునది ఈ లోక మర్యాధను అనుసరించక, దేవునికి అంగీకారమును మరియు పరిపూర్ణమైన చిత్తము చేయుటకు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందండి. ఇప్పుడు, మనము రక్షించబడి యున్నాము, మనము యున్న రీతిగా మరియు మనము పరిశుద్ధాత్మతో నింపబడియున్నాము, ఇప్పుడు మనము కలిగియున్నట్లుగా ఇప్పుడు క్రీస్తులో యున్న మనసు మనలో యుండవలసియున్నది. మనము ఈ జీవితము యొక్క లోక సంభంధమైన కార్యముల నుండి రూపాంతరము చెంది, ఆయన వాక్యము ద్వారా దేవుని ఆత్మ యొక్క రూపాంతరపర్చు శక్తి ద్వారా, దేవుని యొక్క పరిపూర్ణమైన చిత్తమును చేయటలోనికి తేబడవలసియున్నది.

నీవు ఒకప్పుడు అమూల్యమని భావించిన కార్యములను, ఒక ప్రక్కకు పెట్టి మరో దానిలోనికి రూపాంతరము చెందియున్నావు ఒకప్పుడు నీవు ఏ విధముగా వుంటివి, ఇప్పుడు నీవు ఏవిధముగా యున్నావు. చూశారా?.... "మీ మనస్సు మారుట వలన ఆమంచిని, అంగీకారమైన దానిని, మరియు సంపూర్ణమైన దేవుని చిత్తమును నీవు ఋజువు చేయాలి". ఓ, అదే మన మందరము ఎరుగవలసి యున్నది, దానిని ఎలా చేయాలి? చూశారా?. మనము ఇక్కడ యున్నాము, మనము ఆయనను ప్రేమించుదుము ఆయన మనలను రక్షించి యున్నాడు, మరియు ఇప్పుడు మనము ఏమి చేయాలో తెలుసుకోవాలి. మనము కొంచెము పైకి లేచుటకు ఒక చిన్న అడుగు పైకి వేద్దాము. (24)

14. పునరుద్ధానము యొక్క సంపూర్ణతకు ఎదుగుచున్న దారిలో మనము యున్నాము. ఆత్మ ద్వారా నడిపించబడుచున్నాము. ఇప్పుడు నీవు ఇదివరకే పునరుద్ధానము చెందియున్నావు. దేవుడు ఆయనను లేపినపుడు, నిన్నును లేపియున్నాడు. (ఎఫెసీ 2:4-6). ఇప్పుడే కుమారుడు నీమీద యున్నాడు. ఆయన యున్న ఒక మొగ్గ వంటి జీవితము లోనికి ఇప్పుడు నీవు ఎదుగుచున్నావు. ఆ చివరి దినమున పూర్తిగా పునరుద్ధానము చెందుట కొరకు నీవు ఎదుగుచున్నావు. ఇప్పుడు నీలో ఆ సామర్థ్యములను నీవు కలిగియున్నావు. నీకు ఎలా తెలియును? నీ ఆత్మ మార్పు చెందియున్నది, అది కాదంటారా? నీ శరీరము దాని విధేయతలోనికి వచ్చును. అది కాదంటారా? దేని విధేయతలోనకి? ఒక సంఘమునకా? కాదు, వాక్యమునకు, అదే జీవమైయున్నది. అప్పుడు నీవు మృతులలో నుండి పునరుద్ధానము చెందియున్నాము. (కొలస్సీ 3:1-4), (25)

15. పుత్ర స్వీకారము యొక్క సంపూర్ణత కొరకు మనము ఎదురుచూస్తున్నాము: పుత్ర స్వీకారము యొక్క ఆత్మను మనము పొందిన తరువాత, (రోమా 8:15) (26)

పరిదాత్మ ద్వారా క్రీస్తు యొక్క శరీరములోనికి క్రమమైన స్థానములో ఒక ఉద్దేశ్యము కొరకు అ భూమి మీద ఉంచబడతాము దేవుని చిత్తమునకు చేయుటకు (27), మరియు క్రీస్తు యొక్క శరీరములోని అవయములతో పని చేయుటకు (28), ఈ పుత్ర స్వీకారము యొక్క పరిపూర్ణత ఎప్పుడు జరుగుతుంది? మొదటి పునరుద్ధానములో (26) (1 కొరింధీ 15:51-54). ఇది పుత్ర స్వీకారము యొక్క కాలము, దేవుడు తన పరిపూర్ణతను, తన శక్తిని, తన పునరుద్ధానమును. మనలోనికి ఇప్పుడు క్రుమ్మరించును, అప్పుడు సంఘము మరియు క్రీస్తు ఎంత దగ్గరవుతారంటే, చివరకు క్రీస్తు మన మధ్య దృశ్యమానముగా వుంటాడు, మరియు మృతులను లేపుతాడు, మనము ఎత్తబడుటలోనికి వెళతాము (1థెస్స 4:13-18) (29)

16. శరీరము యొక్క మార్పు : తరువాత సంగతి ఊడ్చి వేయటం... చిన్న గుంపు అంతా కలిపి, ఒక నెలలో లేక ఆపైగా ఆమె వెళ్ళిపోతుంది. (మత్తయి 27:51-53), ఆమె ఒక్కటిగా సమకూర్చబడిన వెంటనే, మనము అంతములో యున్నాము! (2 కొరింధీ 5:1-8 1 కొరింధీ 15:51-54), ఫిలిప్పీ 3:20-21, 1 యోహాను 3:1-3). పునరుద్ధరణ (మలాకీ 4:5-6, యోవేలు 2:23-27) :

17. ఏలయనగా, "నేను పునరుద్ధరిస్తాను", అని దేవుడు చెప్పాడు. ఆయన ఎలా దానిని పునరుద్ధరించబోవు చున్నాడు. నలుగురు మరణ వర్తమానికుల ద్వారా అది చంపబడినది. మరలా నలుగురు జీవమునిచ్చు వర్తమానికులు దానిని పునరుద్ధరిస్తారు. మొదటిది ఏమైయున్నది? మార్టిన్ లూథర్ యొక్క నీతికరణము. రెండవ దేమిటి? జాన్ వెస్లీ యొక్క శు ద్దీకరణము, మూడవదేమిటి? పెంతికొస్తు యొక్క వరములు పునరుద్ధరణ. అనగా పరిశు ద్ధాత్మ, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. నాల్గవదేమిటి? వాక్యము. ఏమిటి? వాక్యము. (31).

అంత్యకాల వర్తమానము వధువును సమకూర్చి ఎత్తబడుటకు ఆమెను సిద్ధ పర్చవలెను. అది ఏమి చేయగలుగుతుంది? మలాకీ 4:5-6 ప్రకారము, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన భోధకు ఆమెను తిరిగి తెస్తుంది. (యూదా 3) తండ్రుల యొక్క విశ్వాసమునకు వారిని తిరిగితెస్తుంది. పునరుద్ధరణ కాలములో, అది పెంతికొస్తు భాగము. "నేను పునరుద్దరిస్తాను", అని ప్రభువు చెప్పాడు. అది నిజమై అంత్యకాలపు సువార్తీకరణ. (32).

మీకు మరొక లేఖనము కావలసినట్లైతే, ఇక్కడ తీసుకోండి, అది ప్రకటన 10. "ఆ ఘడియలో, ఏడవ వర్తమానికుడు, ఏడవ దూత పలుకు దినములలో, చివరి దూత, అతడు బూర ఊదబోవుచుండగా దేవుని మర్మము సమాప్తమగును. వాక్యమునకు తిరిగి పునరుద్ధరించబడుట. బైబిలు చెపుతుంది, చివరి దినములలోని ఈ వర్తమానికుడు, అసలైన విశ్వాసమునకు, తిరిగి తండ్రుల విశ్వాసమునకు సంఘమును పునరుద్ధరించును. చివరి దినములలో అసలైన వాక్యమును పునరుద్ధరించును, ఆయన మలాకీ 4వ అ॥లో చెప్పినట్లుగా. (33)

వాక్యము యొక్క పునరుద్ధరణతో, దేవుని శక్తి యొక్క పునరుద్ధరణను మనము పొందుతాము. (34)

18. ఆయన రాకడను గూర్చిన వాగ్ధానము: క్రీస్తు పరలోకమునుండి ఆర్భాటము తో దిగిరావటము ప్రారంభించాడు, అది ప్రజలను ఏకముగా సమకూర్చే వర్తమానము, ప్రజలను సిద్ధము చేయటం (1 థెస్స 4:15–18). అది ముందుగా బయలు వెళ్ళు వర్తమానము, సజీవమైన జీవాహారము, వధువును ముందుకు తెస్తున్నది. రెండవది, పునరుద్ధాన శబ్ధము (క్రీస్తునందు నిద్రించిన మృతుల పునరుద్ధానము), మరియు మూడవది దేవుని బూర, అది ఎల్లప్పుడు ప్రజలను విందుకు పిలుచునదైయున్నది, అది వధువు యొక్క విందు, మధ్యాకాశములో వధువుతో గొఱ్ఱెపిల్ల యొక్క విందు (35)

19. ఒక ఉజ్జీవము : నా ఉద్ధేశ్యములో ఉజ్జీవమనగా, క్రొత్త సభ్యులను లోనికి తెచ్చుట కకలిగి యుండుట కాదు, ఒక ఉజ్జీవముతో ఆ కార్యములన్నియూ వున్నప్పటికి, ఉ జీవమనగా కొంతమంది వ్యక్తులు నూతనముగా మారుటకాదు. కాని ఉజ్జీవమనగా, "ఇంతకు ముందు నీలో యున్న దానినే బ్రతికించుట", వారిని కేవలము బ్రతికించుట. (2 పేతురు 1:12–15) (36)

వధువు ఇంకనూ ఉజ్జీవమును కలిగి యుండలేదు. అక్కడ ఉజ్జీవము లేదు, వధువును ఎ కదిలించుటకు ఇంకనూ దేవుని ప్రత్యక్షత లేదు. చూశారా? మనము దానికొరకు ఎదురుచూస్తున్నాము. ఆమెను తిరిగి మేల్కల్పుటకు ఆ తెలియని ఏదు ఉ రుములు కావలసియున్నది. ఆయన దానిని వాగ్ధానము చేశాడు. ఇప్పుడు గమనించండి. ఇప్పుడు, ఆమె చనిపోయియున్నది. (యోహాను 5:25–27 ఎఫెసీ 2:1–5). (33)

దేవని వాక్యమునే ప్రాధాన్యత కలిగి యుందనియ్యుడి, అదే మనకు అవసరమైయున్నది. ఒక ఉజ్జీవము! అవిశ్వాసమునంతటిని బయటకు కడిగివేయండి. మూఢనమ్మకములు మరియు క్రిములన్నియు బయటకు పోవాలి. దేవుడు ఇంకనూ దేవుడేమో చూడండి. అందుకొరకే మనకు ఉజ్జీవముకావాలి. (37)

ఈ సమయములోనే మనము ఎన్నడూ ఆత్మను ఆర్పివేయరాదని నేను తలంచుచున్నాను. ప్రతిరోజు ఎడతెగక ఉజ్జీవింపబడుతూ మనము ఉజ్జీవములో వుండవలసి యున్నది. క్రీస్తు తనలో జీవించుటకు, తాను దినదినము చనిపోవలసియున్నదని పౌలు చెప్పెను (1కొరింధీ 15:31). మనము ఎన్నడూ ఆ ఉ జ్జీవమును మనలో తప్పక చనిపోనియ్యకూడదు. (38)

గమనించండి. ఆత్మ సంభంధమైన వధువు ఉజ్జీవమును కలిగియుందుటకు ఆరంభించగానే గమనించండి, ఆమె వాక్యపు వరుసలో తన్ను తాను తిరిగి

పేర్చుకొన్నప్పుడు, మరలా అప్పుడు గమనించండి. మీరు చూడండి. వధువును పట్టుకొని తుడిచిపెట్టుకుపోయే ఒక వర్తమానముంటుంది, ఆ లేఖనము ఆ సమయములో ఎలా నెరవేరుతుందో చూడండి. ఆ ఎన్నుకొనబడిన స్త్రీని పట్టుకొంటుంది (39)

ఆమె వెళ్ళిపోక మునుపు, ఆ విధమైన ఉజ్జీవము వస్తుంది, సంఘము మధ్యకు గొప్ప శక్తి వస్తుంది. దాని కొరకు ప్రార్ధన చేయుట కష్టము కాదు, కారణము దానిని ఆయన వాగ్దానము చేసియున్నాడు. ప్రభువా, ఆ మూడవ ఈడ్పు కొరకు మేము ఎదురు చూస్తున్నాము,కారణము అది మా మధ్య మాకొరకు గొప్ప కార్యములను చేస్తుంది. (8)

20. ఇప్పుడు దివిటీలను చక్కపరచే సమయము (మత్తయి 25:6-8)

మొదటగా ఒక వర్తమానము బయలు వెళుతుంది. ఇప్పుడు, "దివిటీలను చక్కపరచే సమయము". లేచి మీ దివిటీలను చక్కపర్చండి. వారు దివిటీలను చక్కపరిచారు. వారిలో కొందరు తమ దివిటీలలో ఏమియూ నూనె లేకపోవుట కనుగొన్నారు. (35)

21. ఆనవాలును అన్వయించుము: (దేవుని ప్రేమ రోమా 5:5, పరిశుద్ధాత్మ)కి అకార్యములు 16:31 నిర్గ 12:13). అప్పుడు దానితో నడువుము. నీ ఇంటివారందరి రక్షణ కొరకు కోరుకొనుము. ఇప్పుడే నీవు దానిని తప్పచేయాలి. ఇది సాయంకాలపు సమయము. ఇప్పుడు, అది అన్వయించే సమయము! ఈ దినములలో ఒక దినమున ఉగ్రత తాకును, అప్పుడు అది చాలా ఆలశ్యమైపోతుంది, చూశారా? నమ్మికతో ఆనవాలును అన్వయించుము.

ఈ దినమున విశ్వాసి కొరకైన ఆనవాలు పరిశుద్ధాత్మయైయున్నది. ఒక రక్తము కాదు, ఒక రసాయినము కాదు, కాని ఆది దేవుని యొక్క పరిశుద్ధాత్మయైయున్నది. ఈ దినము యొక్క సంఘము నుండి దేవుడు కోరే ఆనవాలు అదియే. దేవుడు తప్పక ఈ ఆనవాలును చూడాలి. మన ప్రతి ఒక్కరిలో ఆయన తప్పక దానిని చూడాలి.

దేవుడు ఒక ఆనవాలును కోరుచున్నాడు, నీకై నీవు ఆయన ఆనవాలును పొందియున్నావు, అదే పరిశుద్ధాత్మ. ఆ విధానములో మాత్రమే, ఎన్నడైనా దేవుడు దాటిపోయే గురుతు అది మాత్రమే, ఏలయనగా అది క్రీస్తు యొక్క జీవము నిజముగా విశ్వాసిలోనికి తిరిగి వచ్చి యున్నది, (40)

22. ఎత్తబడుట (1 థెస్స. 4:16-17)

ఒక ఎత్తబడుట ఉండబోవుచున్నది. అది మనకు తెలుసు. అది భవిష్యత్తులో ఉ ందును, (41) "ఎత్తబడుట" అను మాటకు అర్థము బైబిలు చెప్పియున్నది," పట్టుకొనబడుట, పట్టుకొనబడి యుండుట". 1 థెస్స 4:13-17లో మనము చదువుతాము, చివరి దినములలో ఈ గొప్ప ఎత్తబడుట యొక్క క్రమము జరుగుతుంది. (35)

23. మధ్యాకాశములో 3 1/2 సం॥ల గొర్రెపిల్ల వివాహోత్సవపు విందు(ప్రకటన 19:6–9)

ఇప్పుడు యేసు తన సహోదరులకు తన్ను తాను బయలు పర్చుకొనుచుండగా అన్య సంఘము (వధువు) ఎక్కడయుంటుంది? గుర్తుంచుకోండి, యోసేపు యొక్క వధువు తన ఇద్దరి పిల్లలతో రాజభవనములో యుంటుంది, కారణము "అందరూ నన్ను విడవండి, నా నుండి అందరిని బయటవుంచండి", అని యేసేపు అజ్ఞాపించియున్నాడు. (ఆది 45:1–5). కాబట్టి అన్య వధువు యోసేపు యొక్క రాజభవనములో రాచబడియుండెను.

ఎత్తబడినపుడు అన్య సంఘము ఎక్కడకు వెళుతుంది? రాజభవనములోనికి, వధువు ఈ భూమి మీద నుండి తీసివేయబడుతుంది. ఆమె ప్రభువును మధ్యాకాశములో కలుసుకొనుటకు, మహాశ్రమలకు ముందే ఆమె మధ్యాకాశమునకు కొనిపోబడుతుంది. 3 1/2 సం॥ఎలు దేవుని ఉగ్రత, ప్రజలను భాధించుటకు క్రుమ్మరించబడును. (ప్రకటన 11:1– 6 దానియేలు 12:1), ఆమె గొర్రెపిల్ల యొక్క ఆగొప్ప వివాహోత్సవపు విందులో వుంటుంది. అప్పుడు "తన తండ్రి యింటిలో" ఆమెను విడిచిపెట్టి, తరువాత ఆయన తిరిగి వస్తాడు". (యోహాను 14:1–3), ఆయన తన సహోదరులకు తన్నుతాను తెలియపర్చుకొను చుండగా. ఆ సమయములోనే, యాదులు రోముతో చేచికొనిన క్రీస్తు విరోధి యొక్క నిభంధన రద్దు చేయబడును. అప్పుడు రోము మరియు దాని జత సేనలు, వాక్యమునకు భయపడుచూ, వాక్యములో నిలిచియున్న యూదులను నాశనము చేయుటకు పంపబడతారు. (జకర్యా 12:1– 14 13:6)

కాని వారు ఆ పట్టణమునకు వ్యతిరేకముగా దానిని నాశనము చేయుటకు సమీపించుచుండగా, భూమిని నాశనము చేయుచున్న వీరిని, నాశనము చేయుటకు, మనుష్య కుమారుడు తన శక్తిగల సేనలతో దిగి వచ్చుచున్న సూచన ఆకాశములలో కనబడును (మత్తయి 24:29–31), అప్పుడు శత్రువును ఓడించి, అప్పుడు యేసు వచ్చి 1,44,000 మందికి తన్నుతాను కనపరచుకొనును. ఆయన గొప్ప రక్షణ కార్యములను చూచినవారై, వారు ఆయన శక్తిని ఎరిగి వచ్చెదరు! ఆయన గాయములను చూస్తూ, ఆ సమయము వరకు ఆయనను త్రోసి వేసియున్నామని ఎరిగి, వారు భయముతో భీతితో బిగ్గరగా ప్రభాపిస్తారు. పూర్వము యోసేపు ముందు నిలబడినపుడు అతని సోదరులు, వారు చంపబడుదురని మిక్కిలి భీతి చెందిరి. కాని యేసేపు చెప్పినట్లుగా, "మీ మీద మీరు ఆగ్రహపడవద్దు. ఏమి పరువాలేదు. వాటన్నిటిలో దేవుడువున్నాడు. మీ ప్రాణములను కాపాడుటకే ఆయన దానిని చేసియున్నాడు". ఆ విధముగానే యేసు వారికి ప్రేమను, సమాధానమును పలుకుతాడు. (42)

ప్రేమ, ప్రేమ, ఆయనను ప్రేమించండి! ఆయన నీ కొరకు ఏమి చేసియున్నాడో చూడుము. అది ప్రేమ ద్వారా ప్రేమ విధేయతను తెస్తుంది. ప్రేమ అనుగ్రహమును తెస్తుంది.

ప్రేమ వివాహమును తెస్తుంది అక్కడికే మనము ప్రోగవుచున్నాము అదే గొర్రెపిల్ల వివాహోత్సవపు విందు. ఆయన నన్ను కూడా ప్రేమించుచున్నాడని, నా రక్షకుని యొక్క పిలుపు నేను వినుచున్నాను. (40)

24. మనము మూడవ నిర్గమనములో యున్నాము :

ఇప్పుడు దేవుడు ఆత్మసంభంధమైన బబులోనులో(గందరగోళము) నుండి ఎన్నికైన వారిని, కేవలము తనకు ఎన్నికైన వారిని, ఒక ఆత్మ సంభందమైన నిర్గమనములోనికి పిలుచు చున్నాడు. అగ్ని స్థంభము, అభిషేకించబడిన అదే ఆత్మ, ఆయన వాగ్దానము చేసిన భూమిలోనికి మనలను నడుపుచున్నది. ఇప్పుడు ఆయన వారిని పరిశుద్ధాతమ్మ యొక్క ఆత్మ సంభంధమైన బాప్తిస్మము నుండి, (1 కొరింధీ 12:13), గొప్పదైన వెయ్యేండ్ల పాలన యొక్క నిత్యమైన భూమిలోనికి తిన్నగా వారిని తిరిగి తెచ్చుచున్నాడు (యెషయ 2:2-4 యెషయా 65:17-25 యెషయ 25:6-8), (43)

25. జయించువానిని, నాసింహాసనము మీద కూర్చుండ నిచ్చెదను (నాఏలుబడిలో):

వెయ్యి సంవత్సరముల శాంతి రాజ్యములో, వెయ్యేండ్ల పాలనలో ఆ గొప్పరాజులో ఏలుటకు పాలించుటకు కూర్చుండనిచ్చెదను (ప్రకటన 3:20 ప్రకటన 20:4-6). యేసు క్రీస్తును మన రక్షకునిగా, మనలను స్వస్థపరిచే వాడుగా, మరియు మనరాజుగా ఆయన వచ్చి, ఈభూమి మీద ఒక రాజ్యమును స్థాపించుట, మనము వెయ్యి సంవత్సరములు ఆయనతో పాటు ఏలుట మరియు పాలించుట, మరియు సదాకాలము ఆయనతో యుండుటను గూర్చి తెలుసుకొనుట, అది ఒక అద్భుతమైన దీవెనకరమైన సంగతి. (యెషయ 32:1-2) (44)

ప్రభువా, మా జీవితములు ఎంతగానో నీకు సమర్పించబడి, చివరకు పరిశు ద్ధాత్మయే తనకై తాను జీవిస్తూ మా పెదవుల గుండా మాట్లాడును గాక. మేము వీధులలో నడుస్తూయుండగా, మరియు లోకముతో చేతులు రుద్దుతూ యుండగా, మేము వారి వలె తప్పక యుండకూడదని మేము గుర్తుంచుకొందుము గాక ప్రభువా, మేము ప్రక్కకు ఒక అడుగువేసి, వారికకి స్థలమును, ఇక్కడ భూమి మీద వారికి సరైన స్థానమును ఇచ్చుదుము గాక, మేము మరొక రాజ్యము నుండి ప్రతినిధులమై యున్నామని యెరిగి, మేము వెనుక సీటును తీసుకొందుము గాక ప్రభువా, మాకు ఒక రాజ్యమున్నది, అది అధికారములోనికి వచ్చుచున్నది. మరియు మా గొప్పరాజు త్వరలో వచ్చి, తన రాజ్యములోని రాజులందరిని జయించును. మరియు జయించువాడు ఆయనతోపాటు ఈభూమి మీద వెయ్యేండ్లు ఆయనతో కలసి యేలుబడి చేసి, పాలించి మరియు సధా కాలము ఆయనతో యుండును. (45)

=వటవతీవఅషవం:

1. యేసు వైపు చూచుట (63–1229) పేజి. 31
2. ఆయన వాక్యమును ఋజువు చేయుట, (64–0816) పేరా. 236
3. బలవంతుడైన దేవుడు మన ముందు ప్రత్యక్షమాయెను. పేజి. 21–22
4. అంత్యకాలములో అభిషిక్తులు, పేరా, 2019,
5. నిరాశ (63–0901) పేరా. 21.
6. బూరల పండుగ (64–0719%వీ%) పేరా. 243
7. దర్శనమనగా ఏమిటి. (56–01408%ూా%) పేరా. 184
8. నేరారోపణ (63–0707) పేజి. 62
9. యేసు వైపు చూచుట. పేజి. 7
10. ప్రశ్న–జవాబులు (64–0823%వీ%) పేజి. 955
11. పరిపూర్ణ విశ్వాసము (63–0825%జు%) పేరా. 184.
12. నిరాశ. పేరా 22–23
13. బలవంతుడైన దేవుడు మన ముందు ప్రత్యక్షమాయెను. పేజి. 15.
14. ముసుకు తీయబడిన దేవుడు (64–0614%వీ%) పేరా. 74–77
15. ఆ పర్వతం మీద ఆకర్షణ ఏమిటీ? పేరా 119
16. క్రీస్తు బయలుపరచబడిన దేవుని మర్మమై ఉన్నాడు (63–0728) పేజి.
17. క్రీస్తు అనబడిన యేసుతో నేనేమి చేతును? (64–1124%వీ%) పేరా. 15
18. మూడు రకముల విశ్వాసులు. పేరా. 15
19. ఆది సూర్యోదయము. పేజి. 15 20.
20. మొదటి ముద్ర. పేరా, 128, 142
21. లవోదికయ సంఘకాలము. సంఘకాలముల పుస్తకం, పేజి. 327
22. దాని యేలు 70 వారములు. పేరా. 67
23. దేవుని యొక్క రూపాంతర శక్తి. పేరా. 243–244, 212–213, 111
24. రూపాంతర శక్తి. పేరా. 39, 45–48
25. ఆది సూర్యోదయము. పేజి. 50–51, 29
26. ప్రకటన, 5, చిదుగగొట్టిన సర్పము. పేరా. 108
27. గొప్ప యోధుడైన దావీదు. పేరా, 28, 32
28. యెహోవా – ఈరే (57–0326) పేరా. 83
29. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇయ్యబడెను? పేరా. 51
30. ఒత్తిడిని విడచిపెట్టుట(62–0518) పేరా, 112

31. వధువు వృక్షము యొక్క పునరుద్ధరణ. పేజి. 75
32. సాయంకాల సమయ సువార్త. పేరా. 222
33. మూడవ ముద్ర, పేజి. 252-253.
34. యెహోరీవా ఈరే (64-0402) పేరా. 61
35. ఎత్తబడుట పేరా, 128, 130, 141, 152, 154.
36. వెగుప్తులో ఇశ్రాయేలు. పేరా. 1
37. గుర్తించని దేవుని సన్నిధి. పేరా. 4-5
38. నేనెలా జయించగలను? పేరా. 33
39. అదృశ్యమైన ఐక్యత. పేజి. 8
40. గురుతు (63-0901) పేజి. 10. 49-50, 59-60.
41. జరుగనై ఉన్న సంగతులు, పేరా, 20
42. యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత. సంఘకాలముల పుస్తకము. పేజి. 40
43. మూడవ నిర్గమనము. పేజి. 37, 45
44. భయపడవద్దు. ఆది నేనే (60-0305) పేరా. 2
45. పౌలు క్రీస్తుకు ఒక ఖైదీ. పేజి. 2